క్లుప్తంగా

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

పిడుగురాళ్ల: స్థానిక మునిసిపాలిటీ సమావేశ మందిరంలో శుక్రవారం మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందని, సభ్యులంతా సమయపాలన పాటించి తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

నేడు 'ఆసరా' నగదు చెక్కుల పంపిణీ

కారెంపూడి: మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు డ్వాక్రా గ్రూపులకు వైఎస్సార్ ఆసరా పథకం కింద నగదు చెక్కుల పంపిణీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపింది. మండలంలో మొత్తం 944 డ్వాక్రా గ్రూపులకు రూ. 6.94 కోట్లను పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది.

నేడు పిడుగురాళ్లలో 'ఆసరా'..

పిడుగురాళ్ల : పట్టణంలోని మార్కెట్‌లో వైఎస్సార్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

పన్ను చెల్లింపునకు నేడు ఆఖరు

గురజాల : ఆస్తి, నీటి పన్ను బకాయిలు వడ్డీ లేకుండా చెల్లించేందుకు శుక్రవారం ఆఖరని నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మొహన శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి 89 శాతం పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు.

నేడు నాగేశ్వరపురంలో 'గడప గడపకు'


మాచవరం: నాగేశ్వరపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరవుతారని, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాసన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి



నాదెండ్ల: విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని నాదెండ్ల పీహెచ్‌సీ 108 వైద్యాధికారి డాక్టర్ జడ జతిన్‌దేవ్ చెప్పారు. నాదెండ్ల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో చిలకలూరిపేట యంగ్ మన్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కెనడీ, కోశాధికారి ప్రసన్నకుమార్, ప్రిన్సిపాల్ మాధవీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్స్ ట్రోఫీ ఫైనల్‌కు ఈపూరు ఉద్యోగుల జట్టు



ఈపూరు: పల్నాడు జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కలెక్టర్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఈపూరు మండల ప్రభుత్వ ఉద్యోగుల జట్టు ప్రతిభ కనబరిచింది. జిల్లాలోని మూడు డివిజన్ల పరిధిలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఈపూరు మండల ప్రభుత్వ ఉద్యోగుల జట్టు, వినుకొండ అర్బన్ జట్టుపై ఘన విజయం సాధించింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో గెలిచి నరసరావుపేట డివిజన్ నుంచి ఈపూరు మండల జట్టు ఫైనల్‌కి వెళ్లడం జరిగింది.

జూనియర్ సివిల్ జడ్జి హరీష్‌కు సన్మానం



నకరికల్లు: నర్సింగపాడు గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరాలయంలో తెలంగాణ హైకోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన నకరికల్లుకు చెందిన కొమ్మవరపు వెంకటసాయి హరీష్‌బాబు గురువారం కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కొమ్మవరపు పవన్‌కుమార్ శర్మ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దుశ్శాలువాలతో సత్కరించారు. హరీష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం, కాశీవిశ్వేశ్వరస్వామి కృపతో తన లక్ష్యాన్ని చేరుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో కొమ్మువరపు శివ ప్రసాద్, సువర్చలాదేవి, వెంకటసాయి మోహనకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓ రామా.. జయరామా

పల్లెకు శ్రీరామ నవమి పండుగొచ్చింది. రామ నామస్మరణతో గురువారం రామాలయాలు మారుమోగాయి. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించి, సీతారాములను దర్శించుకొని తరించారు. అర్చకులు కోదండరామయ్య కల్యాణోత్సవాన్ని దగ్గరుండి జరిపించారు. పుణ్య దంపతులు పీటలపై కూర్చుని పాల్గొన్నారు. వడపప్పు, పానకం భక్తులకు ఆలయాల కమిటీ నిర్వాహకులు పంపిణీ చేశారు. భారీగా అన్నదానం చేశారు.



సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఆర్టీఐ కమిషనర్ శ్రీనివాసరావు

రామతత్వాన్ని అలవరుచుకోవాలి

పిడుగురాళ్ల: రామ తత్వాన్ని అలవరుచుకోవాలని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో రైస్, ప్యాడీ, కాటన్, ఆయిల్ అండ్ బ్రోకర్ ఆఫీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 47వ శ్రీ రామ నవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. సీతరాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని, తలంబ్రాలు వేశారు. అనంతరం సుమారు 3 వేల మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, అసోసియేషన్ అధ్యక్షుడు కోడూరి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, అసోసియేషన్ కమిటీ సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణం..

దాచేపల్లి: నారాయణపురంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న రామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు కొప్పుల సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, వెన్నా హుస్సేన్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. క్రాంతి నర్సింగ్ ఎదురుగా ఉన్న రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవళ్ల రేవతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహా అన్నదానం చేశారు. చైర్ పర్సన్ దేవళ్ల రేవతి దంపతులు ఎమ్మెల్సీ జంగాను సన్మానించారు.అలాగే దాచేపల్లి బొడ్రాయి సెంటర్, వడ్డెర కాలనీలోని ఆలయాల్లో నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జోనల్ ఇన్‌చార్జి మాశెట్టి బుజ్జి, కౌన్సిలర్లు నాగబండి గురువులు, దేవళ్ల ప్రసన్నలక్ష్మి, వందనపు వెంకట్రామయ్య, నాయకులు గద్దల వేదమణి, నాళం శ్రీనివాసరావు, ఉల్లేరు హనుమంతరావు, బత్తుల వెంకయ్య, కుందురు తిరుపతిరెడ్డి, బత్తుల బయ్యన్న, పల్లపు హనుమంతరావు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కమనీయం..కల్యాణం

విజయపురిసౌత్: స్థానిక రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నిత్యహోమం, ఎదురుకోల ఉత్సవం నిర్వహించారు. కల్యాణ కర్తలుగా హైదరాబాద్‌కు చెందిన పారిశ్రామికవేత్త మోదుకూరి అయ్యన్నరావు, తనూజ దంపతులు, నెల్లూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గుంజా వేణు, హరిత దంపతులు వ్యవహరించారు. అర్చకులు గుడిపూడి బ్రహ్మాచార్యులు, రఘునాథాచార్యుల ఆధ్వర్యంలో కోదండరాముడి కల్యాణం కనుల పండువగా సాగింది. జూనూతుల కృష్ణమూర్తి, ఎస్వీ శ్యాంసుందర్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. శ్రీ సీతారామాలయ కమిటీ ఆధ్వర్యంలో 4 వేల మందికి అన్నదానం చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ అధ్యక్షుడు కోలా వసంతకుమార్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు చిలమకూరి నాగిరెడ్డి, మన్నేపల్లి రామాంజనేయులు, జీవీజీ కృష్ణమూర్తి, జి.అమర్‌కుమార్ రంగారావు, సత్తిబాబు, ఏఈ నరసింహమూర్తి, ఆదుర్తి నాగరాజు, బాలస్వామి, కృష్ణ జూలూరి, సాయి, ప్రసాద్, శివ పాల్గొన్నారు.



నారాయణపురంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ జంగా

భక్తిశ్రద్ధలతో..

రెంటచింతల: మండలంలోని మల్లవరం, తుమ్మకోట, రెంటాల, పశర్లపాడు, పాలువాయి, రెంటచింతల, మంచికల్లు, జెట్టిపాలెం తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సీతారాముల వారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. రెంటచింతల గ్రామ వీధులలో ద్విచక్ర వాహనాలపై యువత జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ..భారీ ర్యాలీ నిర్వహించారు.

ఆదర్శనీయుడు శ్రీరాముడు

పిడుగురాళ్ల: ప్రజలందరికీ ఆదర్శనీయుడు శ్రీరాముడు అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలో శ్రీ రామ నవమి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జానపాడు రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పాల్గొని, బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీ ఐలాండ్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు చేరి.. తిరిగి అమ్మవారి ఆలయం వద్దకు చేరింది. పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జై శ్రీరామ్ నినాదాలతో యువకులు హోరెత్తించారు.



సీతరాముల వారి కల్యాణం



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

కారెంపూడిలో కనుల పండువగా...

కారెంపూడి: శ్రీరామ నవమి సందర్భంగా అంకాలమ్మ గుడి సెంటర్‌లో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. దంపతులు పీటలపై కూర్చుని సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. మిట్ట మీద ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలోని రామాలయంలో సీతారాముల కల్యాణం పూజారి కొమండూరి సత్యనారాయణాచార్యులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త డీవీ వెంకటేష్ భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కాచవరం, పెదకొదమ గుండ్ల, ఒప్పిచర్ల, నరమాలపాడు గ్రామాలతో పాటు అన్ని రామాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.

గ్రామ గ్రామాన..

మాచర్ల రూరల్: కంభంపాడు గ్రామంలోని రామాలయంలో ఆలయ ధర్మకర్తలు గాంతి మస్తాన్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వైఎస్సార్ సీపీ నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కావూరి రామస్వామి, బుగ్గ మల్లారెడ్డి, కారుమంచి వీరేంద్ర, సంజీవరెడ్డి, రమేష్, ఫ్రాంక్లిన్, మున్నా శేఖర్ పాల్గొన్నారు.

రాయవరం, గన్నవరం, కొత్తపల్లి, కొప్పునూరు గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కందుల శివారెడ్డి, బ్రహ్మారెడ్డి, దొండేటి రామకృష్ణారెడ్డి, ఒరుగంటి చిన్న, పోతురెడ్డి కోటిరెడ్డి, నోముల కృష్ణ, సుధాకర్‌రెడ్డి, చామకూర వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమనీయం..

గురజాల: గురజాల పట్టణ నడిబొడ్డులో గల సీతారాముల దేవాలయంలో దేవస్థాన కమిటీ సభ్యుడు కందుల సాంబ శివరావు, అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో, రైల్వే స్టేషన్ సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో కాంట్రాక్టర్ నరహరి, శర్మల ఆధ్వర్యంలో, కొత మిషన్ సెంటర్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరాముని కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దంపతులు పీటలపై కూర్చుని కల్యాణం జరిపించారు. జంగమహేశ్వరపురంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నిర్మాణం చేపడుతున్న కార్మికుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

వాడవాడలా..

పిడుగురాళ్లరూరల్: కోనంకి గ్రామంలో వేంచేసియున్న రాములవారి దేవస్థానంలో సీతరాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి దంపతులు పాల్గొని కల్యాణం నిర్వహించారు. కామేపల్లి గ్రామంలో సీతారాముల వారి దేవస్థానంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఎదుర్కోల ఉత్సవం ఘనంగా జరిగింది. జూలకల్లు ఎస్సీ కాలనీలో, తుమ్మల చెరువు, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

మాచర్ల: పట్టణంలోని 19వ వార్డు రామాలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది. పాత మాచర్లలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు వేముల దుర్గా, మాజీ కౌన్సిలర్ వేముల కళ్యాణి పీఆర్కే దంపతులకు స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించారు. గడియారం స్తంభం సెంటర్‌లోని రామాలయంలో స్వామి కల్యాణం కమనీయంగా సాగింది.

ఘనంగా శ్రీరామ నవమి..

మాచవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుణ్య దంపతులు పీటలపై కూర్చొని సీతారాముల కల్యాణాన్ని జరిపించారు. మాచవరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు.

ఘనంగా శోభయాత్ర

మాచర్ల: పట్టణంలో భారీ స్థాయిలో శ్రీరాముని శోభయాత్ర జరిగింది. యువకులు, హిందూ అభిమానులు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం అనంతరం సాగర్ రింగురోడ్డు, బస్టాండ్ సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా పాత మాచర్లలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వరకు జై శ్రీరామ్..నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

కాషాయ జెండాలు పంపిణీ

విజయపురిసౌత్: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ సీతారామాలయంలో ఛత్రపతి శివాజీ సైన్యం ఆధ్వర్యంలో గురువారం 600 మంది భక్తులకు కాషాయ జెండాలను పంపిణీ చేశారు. హిందుత్వాన్ని చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సభ్యులు పేర్కొన్నారు. వరుసగా మూడో సంవత్సరం కాషాయ జెండాలను భక్తులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఛత్రపతి శివాజీ సైన్యం సభ్యులు కాషాయ జెండాలతో గ్రామ వీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సంతవరపు లక్ష్మీనారాయణ, సీహెచ్ వెంకటేష్, ప్రవీణ్, మహేష్, సాయి, శ్రవణ్, నాగార్జున, చైతన్య, మణికంఠ, మురళి, గాంగు, శివ తదితరులు పాల్గొన్నారు.



పాలువాయి గ్రామ ఆలయంలో పూజా కార్యక్రమాల్లో భక్తులు



కారెంపూడి కోదండ రామాలయంలో..



మంగళసూత్రం భక్తులకు చూపుతున్న అర్చకులు



కాషాయ జెండాలతో శివాజీ సైన్యం బైక్ ర్యాలీ



శోభయాత్రలో యువకులు

ఉత్సాహంగా శోభయాత్ర



కారెంపూడిలో శ్రీరామ నవమి శోభయాత్ర

కారెంపూడి: కారెంపూడిలో శ్రీరామ నవమి శోభయాత్ర వైభవంగా జరిగింది. ద్విచక్ర వాహనాలపై వందలాదిగా యువకులు కాషాయ రంగు జెండాలతో గాంధీ బొమ్మ సెంటర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఎస్సీ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో సాగిన యాత్రలో ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



కోతమిషన్ సెంటర్‌లోని ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న దంపతులు



కోదండ రామాలయంలో స్వామివారి కల్యాణంలో భక్తులు

పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్సీ

దాచేపల్లి: దాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పేర్కొన్నారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.25లక్షలతో ఉపాధ్యాయుల కార్యాలయ భవనం ఆధునికీకరణ, మరో రూ.11లక్షలతో స్థలాన్ని కొనుగోలు చేసి, ప్రభుత్వ నిధులతో అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నామని పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు, హైస్కూల్ సిబ్బంది ఎమ్మెల్సీ జంగాకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ సహకరించటం అభినందనీయమని, తాను కూడా పూర్వ విద్యార్థినని.. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ పరిశీలనలో కమిటీ సభ్యులు కొత్త మధు, పల్లపు వెంకటేశ్వర్లు, బీరువాల సాంబ శివరావు, షేక్ మస్తాన్ వలి, కోటి మేస్త్రీ, కౌన్సిలర్ షేక్ షరీఫ్, గద్దల వేదమణి, నరసింహారావు తదితరులున్నారు.



పెంకులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

చైతన్య గోదావరి బ్యాంకు 247వ శాఖ ప్రారంభం

నరసరావుపేట: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సత్తెనపల్లిరోడ్డు బరంపేట మూడు బావుల సెంటర్‌లో ఏర్పాటు చేసిన 247వ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నరసరావుపేట రూరల్ బ్రాంచ్‌ను గురువారం ఆ బ్యాంక్ చైర్మన్ టి.కామేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగిస్తూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ బ్యాంక్ శాఖ సేవలను నరసరావుపేట పరిసర ప్రాంతాల్లోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. చిన్న, సన్నకారు రైతులు, బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిస్తూ గ్రామీణ బ్యాంకుల్లో ప్రప్రథమంగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్య, తనఖా, భూమి కొనుగోలు వంటి అన్నిరకాల రుణాలు, అన్ని సదుపాయాలను కల్పిస్తుందన్నారు. తమ బ్యాంకు ప్రస్తుతం నాలుగు ప్రాంతీయ కార్యాలయాలు, 247 శాఖల ద్వారా పని చేస్తూ రూ.8,070 కోట్లకు పైగా డిపాజిట్లు సేకరించి, రూ.9,600 కోట్లకు పైగా రుణాలు మంజూరు చేసిందని తెలిపారు. రూ.200 కోట్లకు పైగా లాభాన్ని ఆర్జించిందన్నారు. ఇసప్పాలెం మహంకాళీ అమ్మవారి దేవస్థానం ఎండోమెంట్ అధికారి టి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులోనే అన్నీ బ్యాంకుల కన్నా డిపాజిట్లపై అత్యధిక వడ్డీ వస్తుందని పేర్కొన్నారు. నరసరావుపేట ప్రాంతీయ మేనేజర్ పి.మారుతీరామ్ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రజలందరూ తమ సేవలను వినియోగించుకుని, తాము అభివృద్ధి చెందుతూ, బ్యాంకు అభివృద్ధికి చేయూత అందించాలని కోరారు. తమ బ్యాంకులోనే గ్రాము బంగారానికి అత్యధికంగా రూ.4,150 చొప్పున రుణం అతి తక్కువ వ్యవధిలోనే ఇస్తున్నామని పేర్కొన్నారు. అక్షర నర్సింగ్ హోం డాక్టర్ సప్రంరామ్‌ప్రసాద్, న్యాయవాది నంద్యాల సత్యనారాయణ రెడ్డి, ఇంజినీర్ కె.కమలాకరరెడ్డి, బ్యాంకు హెడ్ ఆఫీస్ ముఖ్యఅధికారి ఓ.ఆంజనేయులు, ఆడిటర్ మురళీకృష్ణ, శాఖాధికారి సాయి సునీల్, క్యాషియర్ ఓ.మహేష్, ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యకుమార్, రామబ్రహ్మం, సత్యనారాయణ, అరవింద్, ఆమని, కోటేశ్వరరావు, సాంబశివనాయక్, యమలయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని బాపట్ల జిల్లా వాసి మృతి

శావల్యాపురం: గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్‌ఐ గల్లా రవికృష్ణ తెలిపిన వివరాల మేరకు.. బాపట్ల జిల్లా ముండ్లమూరు గ్రామానికి చెందిన యరమనేని కోటేశ్వరరావు (39) నకరికల్లు మండలం దేచవరం గ్రామంలో వ్యక్తిగత పనులు చూసుకొని తిరిగి వినుకొండ వైపునకు బైకుపై బయలుదేరారు. శావల్యాపురం హైస్కూల్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. యరమనేని కోటేశ్వరరావు తల, కాలుకు బలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు 108 వాహనంలో నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు ఎస్‌ఐ చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

సత్తెనపల్లి: విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన ఘటన గోరంట్ల గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన మద్దిగుంట్ల రామారావు వ్యవసాయ పనుల నిమిత్తం రూ.1.50 లక్షలతో జత ఎడ్లను 20 రోజుల క్రితం కొనుగోలు చేశాడు. పొలంలో మేతకు వెళ్లి తిరిగి వస్తుండగా గారపాడు రోడ్డులోని పొలంలో రెండున్నర అడుగుల ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆకుల మేసేందుకు వెళ్లిన ఎద్దు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఎద్దు వెళుతుండగా యజమాని దానిని పక్కకు అదిలించాడు. ప్రమాదకరంగా ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగలను మార్చక పోవడంతో ఎద్దు మృతి చెందిందని, ఇది విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యవల్లే జరిగిందని రైతు రామారావు ఆందోళన వ్యక్తం చేశాడు.

కల్లంలో మిర్చి మాయం

పోలీసులను ఆశ్రయించిన బాధిత రైతు

యడ్లపాడు: రాసిపోసిన మిర్చిలో కొంత భాగంగా మాయమైంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. యడ్లపాడు గ్రామానికి చెందిన మిర్చి రైతు కల్లూరి శ్రీనివాసరావు సుమారు 15 క్వింటాళ్ల మిర్చిని పొలంలో రాసిగా పోసి పరదా కప్పిఉంచాడు. యడ్లపాడు పీహెచ్‌సీ వెనుక 16వ నంబర్ హైవే సర్వీసు రోడ్డుకు చేరుకునే ఈ డొంక మార్గంలో ఖాళీ ప్రదేశంలో ఉంచి గోతాల్లోకి తొక్కించేందుకు మిర్చిని ఉంచాడు. వీటి పక్కనే మరికొన్ని టిక్కీలను పెట్టాడు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడికెళ్లి చూడగా పరదా చినిగి, వాటి పక్కనే మిర్చి చెల్లాచెదురుగా కనిపించింది. టిక్కీల్లో రెండు తగ్గడంతో అంతా పరిశీలించి చూశాడు. గుర్తుతెలియని దుండగులు అపహరణ చేసినట్టు గుర్తించి యడ్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



125 మందికి ఉచితంగా కంటి పరీక్షలు

దొడ్లేరు(క్రోసూరు): దొడ్లేరు గ్రామంలోని శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్లో గురువారం గ్రామానికి చెందిన సయ్యద్ మీరావలి ఆధ్వర్యంలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, ధూళిపాళ్ల సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 125 మందికి కంటి పరీక్షలు చేశారు. విజన్ సెంటర్ కో-ఆర్డినేటర్ మల్లేష్, ఫీల్డ్ స్టాఫ్ రత్నకుమార్, సునీత రోగులను పరీక్షించారు. కంటి శుక్లాలు ఉన్నవారు 35, కళ్లజోళ్లు కావాల్సిన వారు 45, కంటి సంబంధిత సమస్యలున్నవారు 40 మంది ఉన్నట్లు గుర్తించారు. కంటిశుక్లాలకు ఉచితంగా ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్స్‌పల్ పానెం శ్రీనివాసరెడ్డి, సోముమస్తాన్‌రెడ్డి, కై పురామకృష్ణరెడ్డి, సయ్యద్ రహీం, మర్రి శ్రీనివాసరెడ్డి, విజ్ఞాన్ స్కూల్ మస్తాన్‌వలి, మాజీ సర్పంచ్ సయ్యద్ అల్లాబక్షు పాల్గొన్నారు.

